# పెళ్లిళ్లగోల..మాయలలీల...!

◆పెట్రేగుతున్న మ్యాట్రిమోనీ మోసాలు ◆పెళ్లిళ్ల పేరుతో లక్షలు దోచేస్తున్న కేటుగాళ్లు ◆అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27 ,ప్రభాతవార్త:** మూడు పదులు దాటిన వయస్సు..ముదురు బెండకాయ అంటూ బంధుగణం విమర్శలు..నచ్చిన సంబంధం కోసం నానా తంటాలు..ఏదో ఒక పెళ్ళి సంబంధం ఖాయం చేసుకుందామనే ఆలోచనతో ఆన్‌లైన్‌లో వెతుకులాట..అందమైన వధువు ఉందనే ప్రకటన కనిపించగానే పరుగెత్తుకుంటూ వెళ్లడం.బ్రహ్మచారుల పెళ్లిపాట్లను పసిగట్టిన మాయగాళ్లు సరికొత్త మోసాలకు శ్రీకారం చుట్టారు. చేతికి అందినంత లాగేసి వదిలేస్తున్నారు. అమాయకులకు వల విసిరేందుకు ప్రకటనలు,సోషల్‌మీడియా వేదికలుగా మారాయి. వీరి వలలో చిక్కి సొమ్ము పోగొట్టుకున్న బాధితుల్లో ఎక్కువగా సంపన్న వర్గాలకు చెందిన వారు,విద్యావంతులే ఉంటున్నారు. ఇటీవల మ్యారేజ్ బ్యూరోల చేతిలో మోసపోయి చాలామంది పోలీసులను ఆశ్రయిస్తున్నారు. డబ్బులు వసూలు చేయడమే టార్గెట్‌గా కేటుగాళ్లు మా ్యట్రిమోనీల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. అందుకు భర్తతో విడిపోయి.. ఒంటరిగా ఉంటూ,ఉన్నత ఉద్యోగాలు ,వ్యాపారాలు బాగా డబ్బున్న వారిని ఎంచుకుంటున్నారు.వారి అమాయకత్వాన్ని ఒంటరి తనాన్ని ఆసరాగా చేసుకుంటున్నారు. మీకు మేమున్నాం అని భరోసా కల్పించి ఒంటరి జీవితంలో ఆశలు రేకెత్తిస్తున్నారు. మాయ మాటలతో మచ్చిక చేసుకుని,వారి బలహీనతను అడ్డంపెట్టుకుని,వివిధ రకాల కారణాలు చెప్పి అందినకాడికి దోచుకుంటున్నారు. ఆతర్వాత ముఖం చాటేసి అడ్రస్‌లేకుండా పోతున్నారు. తాము మోసపోయామని గ్రహించిన కొందరు పోలీసులు,కోర్టులు,కేసులు అంటూ తిరిగి సమాజంలో పలుచన కావడం ఇష్టం లేక మిన్నుండిపోతున్నారు.




**పెళ్ళి చూపులా మజాకా..**

ఆన్‌లైన్‌లో ప్రకటనలు చూసి మ్యారేజ్ బ్యూరోలకు వెల్లడమే ఆలస్యం..రిజిస్టేషన్ పేరుతో రూ. 2000 నుండి 5000వేల వరకు వసూలు చేస్తారు. రిజిస్ట్రేషన్ తంతు ముగియగానే పెళ్లిచూపుల నాటకం ప్రారంభిస్తారు.తమ వద్ద పనిచేసే టెలికాలర్స్,రోజువారి జీతానికి ఏర్పాటు చేసిన విద్యార్థినులతో తమ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఫోన్‌లు చేయిస్తారు. నవ్వుతూ మాట్లాడిస్తారు. అవతలి వ్యక్తుల ఆస్తిపాస్తులు,కుటుంబ నేపథ్యం తదితర వివరాలు సేకరిస్తారు. పార్కులు హోటళ్లలో పెళ్లిచూపులంటూ పిలిపించి ఇద్దరినీ ఒకచోట చేర్చుతారు. ఆఅమ్మాయిలతో పుట్టిన రోజు డ్రామా ప్రారంభిస్తారు. చీరలు నగలు, బహుమతులు గుంజుతారు. ఏకాంతంగా ఉన్నఫోటోలు తీస్తారు,మాయనాటకం ముగిశాక బ్లాక్ మెయిల్‌కు దిగుతున్నారు. ఇటీవల అమీర్‌పేట్‌లో హాస్టల్లో ఉంటూ బుద్దిగా చదువుకునే ఒయువకుడు ప్రకటన చూసి మ్యారేజ్ బ్యూరోను ఆశ్రయించాడు. పేరునమోదు చేసుకుని వారం రోజులతర్వాత కూకట్‌పెల్లిలోని ఓహోటళ్లో పెళ్లి చూపులు ఏర్పాటు చేశారు. నలభై ఏళ్లమహిళలకు మేకప్ వేసి అతడికి పరిచయం చేశారు. యువకుడు ఆమె తనకు నచ్చలే దని చెప్పడంతో నానా గొడవ చేశారు. పరువు పోతుందని భయపడిన ఆయువకుడు తన మెడలో ఉన్న బంగారు గొలుసు ఇచ్చి బయటపడాల్సి వచ్చింది.

**షాదీడాట్‌కామ్‌లో ప్రతిపాదన.. యువతిని నమ్మించి 10లక్షలు మాయం**

మ్యాట్రిమోనియల్ సైట్‌లో పెండ్లి ప్రతిపాదనతో వచ్చిన ఓ వ్యక్తి తమ బ్యాంకు ఖాతాలు సీజ్ అయ్యాయంటూ పెండ్లి కూతురిని నమ్మించి రూ. 10లక్షలు కాజేయడంతో పాటు ఫొటోలు మార్ఫింగ్ చేసి పరువు తీస్తానంటూ బెదిరింపులకు గురిచేస్తున్న ఘటన జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 78లో నివాసం ఉంటున్న యువతి(31) గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యురాలిగా పనిచేస్తున్నది. ఇటీవల పెండ్లి సంబంధాల కోసం షాదీ డాట్ కామ్‌లో ప్రకటన ఇవ్వగా.. హర్ష చెరుకూరి అనే యువకుడికి చెందిన వివరాలను నిర్వాహకులు అందజేశారు. యువతి నంబర్‌ను హర్షకు ఇచ్చారు. దీంతో గత నెల 30వ తేదీ నుంచి వారిద్దరూ వాట్సాప్‌లో చాటింగ్ ద్వారా మాట్లాడుకుంటున్నారు. తన తల్లి చికాగోలోని వైద్యురాలిగా పనిచేస్తుందని తమకు పెద్ద ఎత్తున వ్యాపారాలు ఉన్నాయని, ఇటీవల ఐటీ శాఖ దాడులతో బ్యాంక్ అకౌంట్స్ సీజ్ అయ్యాయని చెప్పాడు. త్వరలోనే తల్లి ఇండియాకు వచ్చి పెండ్లి గురించి ఫైనల్ చేస్తుందని నమ్మించాడు. అతడి మాటలు నమ్మిన ఆ యువతి అతడితో మరింత సన్నిహితంగా మాట్లాడటం మొదలుపెట్టింది. ఈ క్రమంలో తనకు చెందిన కొన్ని ఫొటోలు అతడికి పంపించింది. కాగా, ఇటీవల యువతికి ఫోన్ చేసిన హర్ష తనకు అర్జెంట్‌గా కొంత డబ్బు కావాలని, తమ అకౌంట్స్ సీజ్ కావడంతో పాటు పాన్ కార్డును ఐటీ అధికారులు తీసు కువెళ్లారని నమ్మించాడు. దీంతో అతడు సూచించిన నంబర్లకు పలు దఫాలుగా రూ. 10.94లక్షలను యువతి పంపించింది. త్వరలోనే డబ్బు లు పంపిస్తానని, ఫిబ్రవరి 21న తల్లి అమెరికా నుంచి వచ్చాక నిశ్చి తార్థం ఉంటుందని చెప్పాడు. కాగా, ఈనెల 21న తల్లి వస్తుందని చెప్పిన హర్ష ముఖం చాటే యడంతో అనుమానం వ చ్చిన ఆ యువతి తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరింది. దీంతో తీవ్ర పదజాలంతో దూషించిన హర్ష అంతుచూస్తానం టూ బెదిరింపులకు దిగాడు. అంతటితో ఆగకుండా తన వద్దనున్న యువతి ఫొటోలను మార్ఫింగ్ చేసి నగ్న వీడియోలు, ఫొటోలు తయారు చేయించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయిస్తానంటూ బ్లాక్ మెయిల్ చేశాడు. తనకు రూ.10 లక్షలు ఇస్తే ఫొటోలు డిలీట్ చేస్తానని, లేకుంటే మార్ఫింగ్ ఫొటోలతో జీవితం నాశనం చేస్తానంటూ బెదిరించాడు. దీంతో ఆందోళనకు గురైన ఆ యువతి జరిగిన విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పింది. షాదీ డాట్ కామ్ ప్రతినిధులకు ఫిర్యాదు చేసి వాకబు చేయగా.. అక్కడ కూడా తప్పుడు వివరాలు ఇచ్చినట్లు తేలింది. దీంతో ఈ మేరకు బాధి తురాలు బుధవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. హర్ష చెరుకూరి అనే వ్యక్తిపై బీఎన్ఎస్ 79, 351(2), 319(2), 318(4)తో పాటు ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**అండగా ఉంటానని..**

సైబరాబాద్ ప్రాంతానికి చెందిన ఓమహిళ 2017లో విడాకులు తీసుకుంది. మరో వివాహం కోసం మాట్రిమెనీ సైట్‌లో ప్రొఫైల్‌లో అప్‌లోడ్ చేసింది. ఓవ్యక్తి ఫోన్‌చేసి ఆమెతో పరిచయం చేసుకున్నాడు. రోజూ ఫోన్లు,వాట్సాప్ మెసేజ్‌లు చేసుకునే వారు. కొద్దిరోజుల తర్వాత పెళ్లి ప్రస్తావన తీసుకువచ్చాడు. ఆమె సరేనంది. ఇందుకోసమే వేచి చూసిన ఆతగాడు ఓరోజు వ్యాపారంలో నష్ట పోయానని కొంత ఆర్థిక సాయం చేస్తే వ్యాపారం పుంజుకుంటుందని నమ్మించాడు. కాబోయే భర్తే అని భావించిన ఆమె రూ.5లక్షలు అతని అకౌంట్‌లో జమ చేసింది. ఆతర్వాత వివిధ కారణాలు చెప్పి రూ.11లక్షలు తన అకౌంట్‌లు వేయించుకున్నాడు. రానురాను అతని మాటతీరు,ప్రవర్తనలో మార్పురావడంతో ఆమె డబ్బుల గురించి అడిగింది. అప్పటివరకు ఏదో చెప్పిన మాయగాడు తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. మోసపోయానని గ్రహించిన మహిళ పోలీసులును అశ్రయించింది.



హైదరాబాద్ వార్త

# భవన నిర్మాణాల మంజూరు వేగవంతం

**-జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి**


జోనల్, డిప్యూటీ కమిషనర్లకు బిల్డ్‌నౌపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ ఇలంబర్తి, సిసిపి శ్రీనివాస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇక నుండి భవన నిర్మాణాల అనుమతులు వేగవంతంగా జరుగుతాయని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అన్నారు. గురువారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫీషియల్ ఇంటలీజెన్స్ టెక్నాలజీ రూపొందించిన బిల్డ్‌నౌపై జోనల్, డిప్యూటీ కమిషనర్ లకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... బిల్డ్ నౌ అప్లికేషన్ అప్లోడ్ చేసే విధానంపై పలువురికి శిక్షణ కల్పించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మార్చి 9 వరకు నిర్వహించి, మార్చి 10వ తేదీ నుండి బిల్డ్ నౌ అప్లికేషన్ ప్రారంభించే అవకాశం ఉన్నందున జిహెచ్ఎంసి జోనల్, డిప్యూటీ కమిషనర్‌లకు బిల్డ్ నౌ అప్లికేషన్ అవగాహన కల్పించేందుకు ఓరియంటేషన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆర్టిఫీషియల్ టెక్నాలజీ తో రూపొందించబడిన నేపథ్యంలో ప్లాన్‌లో అప్లోడ్ చేసే సమయంలో అందులో ఉన్న లోపాలను గుర్తిస్తుందని, మొత్తం ప్లాన్ మొదటి నుండి పరిశీలించాల్సిన అవసరం ఉండదని, గుర్తించిన అంశాన్నే సవరించి అప్లోడ్ చేసే వెసులుబాటు ఉందని అన్నారు. అప్లికేషన్ పరిశీలన చేసే సందర్భంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా ప్లాన్, చెరువు పక్కన ఎంత దూరంలో ఉంది, కోర్టు కేసులు ఉన్నాయా అప్లికేషన్ లోనే పొందుపర్చడం జరుగుతుందని వివరించారు. వాటిని పరిశీలించి తొందరగా ఇచ్చే అవకాశం ఉంటుందని సైట్ కూడా పరిశీలన చేసే అవకాశం కలదన్నారు. అప్లై చేసే వారు చివరగా కోర్టు కేసులు గాని, ఇతర ఎలాంటి కేసులు లేవని ఏదైనా సమస్య ఉంటే మొత్తానికి నేనే బాధ్యత వహిస్తానని ధృవీకరణ సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసీపీ శ్రీనివాస్, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంత్, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, వెంకన్న, అడిషనల్ సిసీపీలు గంగాధర్, ప్రదీప్, వీరన్న టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెందాలి : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ


మారేడ్‌పల్లి కస్తూర్బాగాంధీ మహిళా కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,కళాశాల చైర్మన్ నరోత్తమ్‌రెడ్డి, ప్రిన్సపాల్ రాజశ్రీ తదితరులు తదితరులు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 27 ప్రభాతార్త:** మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధికి పాటుపడాలని, తమ పిల్లలను చదివించి వారికి అండగా నిలువాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. గురువారం సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బాగాంధీ డిగ్రీ,పిజీ,కళాశాల గోల్డెన్ జూబ్లీ మహోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాలలో ప్రతిభకనబర్చి జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభకనబర్చినందుకు వారిని ప్రశంసించారు. కళాశాల చైర్మన్ పి. నరోత్తమ్‌రెడ్డి,కార్యదర్శి ఎండి. భహిముద్దీన్, ప్రిన్సపాల్ డాక్టర్ రాజశ్రీలు మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. విద్యార్థినీలకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు పాటుపడుతున్నామన్నారు. అందు వల్ల తమ కళాశాలకు నాక్ అక్రిడియేట్ ఏ ప్లెస్ గ్రేడ్ నాలుగు సార్లు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వివిధ కోర్సులలో అత్యధిక మారు ్కలు, క్రీడా, సాంస్కృతి రంగాల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థినీలకు మెమోంటో,ప్రశంస పత్రాలు గవర్నర్ చేతుల మీదుగా అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి డి. సురేశ్‌కుమార్, మేజర్ జయసుధ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీల చేత పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం కస్తూర్బాగాంధీ కళాశాల రూపొందించిన వార్షిక బుక్కును గవర్నర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# సికింద్రాబాద్‌లో ఓ హోటల్‌కు బాంబు బెదిరింపు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న అశోక హోటల్‌కు గురువారం తెల్లవారు జామున ఓ ఆకతాయి బాంబు పెట్టానని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు బాంబు స్వ్కాడ్, డాగ్ స్వ్కాడ్ బృందాలు తనిఖీ నిర్వహించారు. ఆ హోటల్‌లో బాంబు లేదని తేలడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసిన వ్యక్తి ఎవరిని గోపాలపురం పోలీసులు వివరాలు సేకరించగా పెద్దపల్లి నుంచి ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసినట్లు గుర్తించారు. ఆ అజ్ఞాత వ్యక్తి ఒక లాడ్జీలో ఉండి కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసినట్లు నిర్ధారించారు. ఫోన్ నెంబర్ ఆధారంతో ట్రాక్ చేసిన పోలీసులు లాడ్జీ యజమానిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

# షాది డాట్ కామ్ పేరుతో మోసం ...

**పంజగుట్ట, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):** షాది డాట్ కామ్ ద్వారా పెళ్లి సంబంధం.వైద్యురాలితో పరిచయం. త్వరలో పెళ్లి చేసుకుందాం అంటూ నమ్మించిన కేటుగాడు.తమ బ్యాంక్ అకౌంట్స్ ఆదాయపు పన్ను శాఖ సీజ్ చేసింది అంటూ నమ్మించి మోసం.రూ 10.94 లక్షలు తీసుకుని బ్లాక్ మెయిల్ .మరో 10 లక్షలు ఇవ్వకపోతే ఫోటోస్ మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తా అని బెదిరింపులు.వైద్యురాలు (31)ఫిర్యాదుతో హర్ష చెరుకూరి అనే వ్యక్తి మీద కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు.

# రెండు నిమిషాల్లో ట్రాన్స్‌ఫర్ చేయిస్తా..!

**పంజాగుట్ట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** పంజాగుట్ట లో కారు ఓనర్ హల్చల్ చేశాడు.రెండు నిమిషాల్లో ట్రాన్స్ఫర్ చేయిస్తా..అంటూ ట్రాఫిక్ పోలీసుల మీద చిందులు తొక్కాడు.నాలుగు వేల పెండింగ్ చలానా కోసం నా కారు ఆపడానికి ఎన్ని గుండెలు అంటూ రెచ్చిపోయాడు.నా ఇంట్లో కారుకు 16 వేల పెండింగ్ చలానా ఉంది.. ఎవరూ అడగలేదు.. నన్నే ఆపుతావా అంటూ వీరంగం..సృష్టించాడు. పంజాగుట్ట మెర్క్యూర్ హోటల్ వద్ద వాహన తనిఖీలలో న్యూసెన్స్. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**హయత్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... బీహార్‌కు చెందిన దుకణ్‌కుమార్(26)ఆరునెలల క్రితం నగరానికి వలసవచ్చి పెద్దఅంబర్‌పేట జేసీబీ జంక్షన్ సమీపంలోని జైహనుమాన్ ఎర్త్వ సూవర్స్‌లో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. దుకణ్‌కుమార్‌తో పాటు అదే ప్రాంతానికి చెందిన అంజనీదాస్, ధర్మేందర్ కుమార్‌లు ఒకేగదిలో ఉంటున్నారు. ఈనెల 25నే రాత్రి పని పూర్తిచేసుకున్న అనంతరం రాత్రి 10 గంటల సమయంలో భోజనాలు పూర్తయ్యాక నిద్రపోయారు. 26న తెల్లవారుజామున 3.30 గంటలకు అంజనీదాస్ నీరు తాగడానికి లేచినపుడు దుకణ్‌కుమార్ కన్పించలేదు. అతని గురించి వెతకగా ముందున్న మరోగదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని కన్పించాడు. వెంటనే వారు 100కు డయల్ చేయగా... వారు ఉస్మానియాకు తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే అతను ఆత్మహత్య చేసుకుని ఉంటాడన్న మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గుడిమల్కాపూర్ లో జింక ప్రత్యక్షం


జింకను పట్టుకున్న ఆసిఫ్ నగర్ పోలీసులు.

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గుడిమల్కాపూర్ సాయిబాబా దేవాలయం వద్ద ఓ జింక ప్రత్యక్షమైంది. ఎక్కడి నుంచి వచ్చిందో ఏమో తెలియదు గానీ మెహిదీపట్నం నుంచి సాయి బాబా దేవాలయం మధ్యన ఉన్నటువంటి మహమ్మదీయ మజీద్ వద్ద జింకను కుక్కలు వెంటాడుతుండడాన్ని స్థానికులు గమనించారు. వెంటనే 100కు డయల్ చేయడంతో స్థానిక ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయం చేత జింకను పట్టుకున్నారు. సైఫాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఇంతియాజ్ అహ్మద్‌కు జింకను అప్పగించినట్లు ఆసిఫ్ నగర్ పోలీస్ ఇన్ స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఇదిలా ఉండగా పోలీసులు జింక ఎక్కడి నుంచి వచ్చింది అనే కోణంలో స్థానికంగా ఉన్నటువంటి సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# రాష్ట్రపతి నిలయంలో సైన్స్‌డే వేడుకలు


సైన్స్‌డేను ప్రారంభిస్తున్న సిసిఎంబి మాజీ డైరెక్టర్ చింతకగిరి మోహన్ రావు


ప్రారంభోత్సవ వేడుకలో విద్యార్థులు

**అల్వాల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** బొల్లారం రాష్ట్రపతి నిలయంలో సైన్స్‌డే ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. సిసిఎంబి, ఐఆర్ఎస్సీ, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఐఎన్, ఎన్జీఆర్ వంటి సంస్థలు పరిశోధన, అవిష్కరణలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేశాయి. సైన్స్‌డే వేడుకలను సిసిఎంబి మాజీ డైరెక్టర్ చింతకగిరి మోహన్ రావు, భట్నాగర్ అవార్డు గ్రహీత నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ మాజీ డైరెక్టర్ శశికరన్ బోయిన్‌దలలు ప్రారంభించారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ విభాగం స్పేస్ సైన్స్‌కు సంబంధిత స్టాల్‌ను ఏర్పాటు చేసింది. సర్వే ఆఫ్ ఇండియా డ్రోన్ సర్వే, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సస్టేనబుల్ అగ్రికల్చర్, లిపిడ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీసియన్ ఫుడ్ అండ్ బాడీ కంపోజిషన్, స్టార్టప్ కంపెనీ జెన్‌ట్రిక్స్, రోబోటిక్స్‌కు సంబంధించి స్టాళ్ళు కొలువుతీరాయి. బుక్ ,ఫోటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సైన్స్‌డే ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ పోటీలులో పాలు పంచుకుంటున్నారు. పెయింటింగ్, క్విజ్, సైంటిఫిక్ ఆర్అండ్‌డి, పోస్టర్ మేకింగ్ పోటీలు జరుగుతున్నాయి.

# “హలీం” ప్రియులకు షాక్

**-ధరలు భారీగా పెంచిన రెస్టారెంట్లు**
**-గతేడాది కంటే 10నుంచి 20శాతం పెరుగుదల**
**-మటన్, మసాలాల ధరలు పెరగడమే కారణం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** రంజాన్ మాసం సమీపిస్తోంది.. ముస్లింలు పవిత్రంగా భావించే ఈ మాసంలో ఉపవాస ( రోజా ) దీక్షకు సిద్ధమవుతున్నారు. రంజాన్ కోసం ముస్లింలు ఎంతగా ఎదురుచూస్తారో హలీం ప్రియులు కూడా అంతే ఎదురు చూస్తారు. రంజాన్ స్పెషల్ హలీం ఇందుకు కారణం. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అన్న తేడా లేకుండా చాలామంది హలీం తింటారు. అయితే.. రంజాన్ వేళ హలీం ప్రియులకు రెస్టారెంట్లు షాక్ ఇస్తున్నాయ్యి. హలీం ధరలను భారీగా పెంచాయి. ్ల. హలీంధరపై 10శాతం నుండి 20శాతం వరకు పెంచుతున్నాయి. గతేడాది రూ. 250 -280గా ఉన్న హలీం ఇప్పుడు రూ.30 నుంచి రూ. 50వరకు పెంచుతన్నారు.


మటన్, మసాలా ధరలు పెరగడమే కారణం..

మటన్, మసాలా దినుసుల రేట్లు పెరగడమే హలీం రేట్లు పెంచడానికి కారణమని రెస్టారెంట్ల యజమానులు చెబుతున్నారు. గత ఏడాదికి ఈ ఏడాదికి మసాలా దినుసుల రేట్లు 25శాతం వరకు పెరిగాయని.. మటన్ రేట్లు కూడా గత ఏడాదికంటే ఎక్కువ ఉండటంతో హలీం రేట్లు పెంచక తప్పలేదని అంటున్నారు. కొన్ని రెస్టారెంట్లలో హలీం ధర రూ. 280గా ఉంటే.. మరికొన్ని రెస్టారెంట్లలో రూ. 340గా ఉంది. వాస్తవానికి కొంత కాలం కింద వరకు రంజాన్ మాసంలో తప్ప ఇతర సమయంలో హలీం పెద్దగా దొరికేది కాదు. కానీ.. ఇప్పుడు ఏ సీజన్లో అయినా హలీం దొరుకుతోంది. జొమాటో, స్విగ్గీ వంటి ఫుడ్ డెలివరీ యాప్స్ లో కూడా హలీం లభిస్తోంది. అయితే.. రంజాన్ సీజన్లో మాత్రం హలీంకు ఆఫ్ లైన్లోనే డిమాండ్ ఎక్కువ ఉంటుందని రెస్టారెంట్ ఓనర్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా..ఈ ఏడాది బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న క్రమంలో చికెన్ హలీం అమ్మకాలపై రెస్టారెంట్లు డైలమాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా మటల్‌హలీమ్ డిమాండ్ పెరిగే అవకాశంఉంది.

# ఆలోచింపచేసిన ‘చరణ దాసు నాటకం’

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ప్రతి మనిషిలోనూ మంచి చెడు వుంటాయని సందర్భానుసారం ఆ గుణాలు బయట పడతాయని తెలిపే చరణ దాసు నాటకం. జానపద కథ నేపథ్యం లో ఆంగ్ల కథ రాబిన్ హుడ్ లా చరణ దాసు వొక మంచి దొంగ వున్నవారి నుంచి దోచుకొని లేనివారికి పంచే గుణము. హాబీబ్ తన్వీర్ రచించిన చరణ దాసు నాటకం రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ఉదయ భాను దర్శకత్వం లో ప్రదర్శించారు భూమిక థియేటర్స్ గ్రూప్ నిర్వహణలో బబ్లూ కళ్యాణ్ జ్ఞానేస్వర్ వినోద్ మణి తదితర యువతరం ఈ నాటకం లో పాత్రలు ధరించారు. ప్రతి నెలా టికెట్ పై నాటక పై నాటకం ఉద్యమం లా గత మూడున్నర దశాబ్దాల గా కొనసాగిస్తున్న రస రంజని నాటక సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు పూర్వ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి, పూర్వ కార్యదర్శి కామేశ్వరరావు, కార్యదర్శి కేతినేని నటరాజు, కోశాధికారి సేనాపతి, ఉపాధ్య రామకోటేశ్వరరావు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


నాటక ప్రదర్శన నిర్వహించిన దృశ్యం

## నాణ్యమైన విద్యను అందించేందుకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలి : ఎంవి.ఫౌండేషన్



అడ్డగుట్ట వచ్చే బడ్జెట్‌లో విద్యకు 15 శాతం పెంచాలని సంతకాల సేకరణ చేస్తున్న తల్లుల సంఘం ప్రతినిధులు

**అడ్డగుట్ట,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు 15 శాతం పెంచాలని తల్లుల సంఘం, బాలలహక్కుల పరిరక్షణ వేధిక డిమాండ్ చేసింది. గురువారం అడ్డగుట్టలోని బాబుజగ్జీవన్ రామ్ భవన్‌లో నిర్వహించిన సదస్సులో సి. ఆర్. పి.ఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ, తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ ప్రాధమిక స్థాయి ఉనుంచి పిజి వరకు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా శాఖకు 15 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు జమునా, శోభ, పుష్ప,శాంత, స్వరూప,సువర్ణ,భాగ్య, సుమలత, లావణ్య, సౌజన్యలు పాల్గొన్నారు.

### నగరంలో సెల్‌ఫోన్ టవర్స్‌ను ఏర్పాటు చేయాలి: కన్నాభిరామ్



బి.ఎస్.ఎన్.ఎల్ అధికారులతో సమావేశమైన టెలికాం అడ్వైజర్ కమిటీ ప్రతినిధులు కన్నాభిరామ్ తదితరులు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బి.ఎస్.ఎన్.ఎల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సిగ్నల్స్‌ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ సి.హెచ్.కన్నాభిరామ్ విజ్ఞప్తి చేశారు. గురువారం అడ్డగుట్ట డివిజన్ తుకారాంగేట్‌లో నివాసం ఉంటున్న బిజెపి నేత బి.ఎస్.ఎన్.ఎల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ అధికారులతో సమావేశమై పలు సూచనలు ఇచ్చారు.

### వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

-ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి

**ముషీరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు కొద్దిపాటి జాగ్రత్తలు పాటించాలని ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి తెలిపారు. గురువారం ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల వల్ల, ఆ వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు వడదెబ్బ బారిన పడతారని తెలిపారు. హైపర్ థెర్మియాతో పాటు చెమట, వికారం, వాంతులు, ఎర్రబడిన చర్మం, వేగవంతమైన శ్వాస, అధిక హృదయస్పందన, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే అది వడదెబ్బగా భావించి, తక్షణం వైద్య సహాయం తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, ఎక్కువగా ఎండలో పనిచేసేవారికి వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేసవిలో కొన్ని చిట్కాలు పాటించటం ద్వారా వడదెబ్బని నివారించవచ్చునని, వదులుగా తేలికపాటి, లేత రంగు దుస్తులు ధరించటం, చల్లని ద్రవాలు త్రాగటం,దోసకాయ, పుచ్చకాయ, దానిమ్మ, అరటి పండు వంటి పండ్లను ఎక్కువగా తీసుకుంటూ ఉండాలని తెలిపారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా టోపీ, సన్‌గ్లాసెస్, సన్‌స్క్రీన్ లోషన్ వాడటం ద్వారా వడదెబ్బ నుండి రక్షించుకోవచ్చునని సూచించారు.

## మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



శ్రీశైలంగౌడ్‌తో ఆలయ కమిటీ సభ్యులు

**పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ జాతరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దేవాదాయ శాఖ అభివృద్ధి గణనీయంగా పెరిగింది అన్నారు. శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు నియోజవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. నియోజకవర్గంలో ఆయా దేవస్థానాలలో బోనాలు, జాతర మహోత్సవ కార్యక్రమాలు చూస్తే చాలా సంతోషమేసిందన్నారు. శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు జి.జీతయ్య, ప్రధాన కార్యదర్శి జి.బాలప్ప, ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు, బాల మల్లేష్, వెంకటేష్, ఎల్లప్ప, శ్రావణ్ కుమార్, పులి సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి వేడుకల్లో కొలన్ హన్మంత్‌రెడ్డి



భక్తులకు అన్నవితరణ చేస్తున్న హన్మంత్‌రెడ్డి

**నిజాంపేట్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

మహాశివరాత్రి సందర్భంగా గురువారం నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం, శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వెలసినటువంటి శివలింగానికి ఆలయ కమిటీ వాసుల ఆహ్వాన మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, ఎస్‌ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# వైద్యులకు అబ్దుల్ కలాం విశిష్ట సేవా పురస్కారాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

సాయి ఆయూష్, గ్లోబల్ బ్లెస్‌పుల్‌ల ఆధ్వర్యంలో విశిష్ట సేవలు అందించిన వైద్యనిపుణులకు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అవార్డులను ప్రదానం జరిగింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాదాపూర్‌లో జరిగిన ఈ వేడుకల్లో ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్‌కుమార్ కాన్‌దార్, డాక్టర్ యశోద, డాక్టర్ శశిధర్, డాక్టర్ నటీష్ కొలుసు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, అపోలో హాస్పిటల్ డాక్టర్ హరికుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన, ధ్యానం ద్వారా మందుల అవసరాలను తగ్గిస్తుందన్నారు. సర్జరీలు, చికిత్సలకంటే ధ్యానం విశిష్ట పాత్ర వహిస్తుందన్నారు. రోగం వచ్చిందానికంటే రాకముందే ఆరోగ్యం కోసం పాటుపడాలని, అందుకు ధ్యానం విశిష్టతను సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డు ఐఎఎస్ అధికారి అజేయ్ మిశ్రా మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో అనంతమైన శక్తి ఉంటుందని, ఆనందకర శివ చైతన్యం అర్థం చేసుకుంటే ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ఆనందకర జీవితాన్ని పొందుతారని పేర్కొన్నారు. డాక్టర్ దిలీప్ కుమార్ కాన్‌దార్ మాట్లాడుతూ తాను అందిస్తున్న వైద్య సేవలకు గుర్తుగా అబ్దుల్‌కలాం అవార్డు అందించడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని స్ఫూర్తివంతమైన సేవలు అందజేస్తానని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యనిపుణుడు డాక్టర్ మహేష్ మర్థా మాట్లాడుతూ కొంత సమయం ధ్యానానికి కేటాయిస్తే మానసికంగా మరింత దృఢత్వం పొందుతారని,తద్వారా జబ్బుల శాతం తగ్గుతాయని వివరించారు. విరించి హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ ఇటీవల పెరుగుతున్న గుండె పోట్లకు వత్తిడులే కారణమని, వత్తిడులు తగ్గించుకునేందుకు, మానసిక ప్రశాంతతకు ధ్యానం తోర్పడుతుందన్నారు. హెచ్‌డిఎఫ్‌సి సంస్థ తెలుగురాష్ట్రాల అధ్యక్షురాలు అనాన్య సిమ్లాయిన్ మాట్లడుతూ మహిళలు మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే సమాజానికి ఆలంబనగా అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2017 ఏషియా మిస్ ఫసిపిక్ సుధాజైన్, సాయి ఆయూష్ కాస్మోటిక్ సెంటర్ అధినేత డాక్టర్ మల్లేశ్వర్‌రావు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆర్థోవైద్యనిపుణులు డాక్టర్ రోహిత్ రూపొందించిన త్రిదేవా డికొడెడ్ పుస్తకావిష్కరణ జరిగింది.



త్రిదేవా డికొడెడ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రిటైర్డు ఐఎఎస్ అజేయ్ మిశ్రా, డాక్టర్ హరికుమార్,డాక్టర్ మల్లేశ్వర్‌రావు,చిత్రంలో అబ్దుల్ కలాం విశిష్ట సేవా అవార్డు అందుకున్న డాక్టర్ దిలీప్ కుమార్ కాన్‌దార్ తదితరులు

## మహాకుంభమేళాలో 45రోజుల పాటు సేవా కార్యక్రమాలు : సురేష్



**హైదరాబాద్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**

మహాకుంభమేళాలో 45రోజుల పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు అఖిల భారత ధర్మాచార్య పీఠం నేషనల్ జనరల్ సెక్రటరీ పెరిక సురేష్ వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రయాగ్‌రాజ్‌లోని త్రీవేణి సంగమంలో మహాకుంభమేళా ఆరంభం నుంచి మహాశివరాత్రి వరకు నిత్యన్నధానాలు, వసతి, వైద్యసేవలు, స్వామిజీలతో భాగవత గోష్టిలు నిర్వహించామని తెలిపారు. తన నేతృత్వంలో 270 కుటీరాలు ఏర్పాటు చేసి లక్ష మందికి పైగా ఉచిత వసతి కల్పించామన్నారు. తెలంగాణ నుంచి అత్యధికంగా నల్గొండ నుంచి 20వేల మందికి సవతి కల్పించామని తెలిపారు, ప్రతీ రోజుకు 2వేల మందికి అన్నధానకార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రముఖ స్వామీజీ శ్రీరాం భద్రాచార్యులతో పాటు, వీరేంద్ర శాస్త్రీ , జగద్గురు శంకరాచార్య అనంత శ్రీభూషిత్ శంకరాచర్య స్వామీజీల, స్వామి విమల్‌దేవ్ లతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అఖండ దీపోత్సవాలు, శివపూరణ, నిత్యాభిషేకాలు వంటి దైవ కార్యక్రమాలు నిర్వహించినట్లు సురేష్ వివరించారు. గతంలో ఆయోద్యలో 11రోజుల పాటు యాగంలో పాల్గొన్న స్ఫూర్తితో ఈ 45రోజుల పాటు మహాశివుని సన్నిధిలో గడపడం తన పూర్వజన్మసు కృతమని పెరిక సురేష్‌పేర్కొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ శరత్‌చంద్ర



బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** మార్చి 5.వ,తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను గురువారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ బి. శరత్‌చంద్ర పరిశీలించారు. గంధంగూడాలోని విజ్ఞాన్ కళాశాల, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలకు వెళ్లి ఏర్పాట్లు పరిశీలించారు. మంచినీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, కుర్చీలు, బెంచీల ఏర్పాటుపై ఆరా తీశారు. కళాశాలల యాజమాన్యాలతో మాట్లాడుతూ విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సెంటర్ల వద్ద పరీక్షలు ఉన్న రోజుల్లో 144 సెక్షన్ ఉంటుందని, నిబంధనలకు లోబడి నడుచుకోవాలని తెలిపారు. ఇంటర్ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు తగిన వాతావరణంను కల్పించాలని పేర్కొన్నారు. సెంటర్లను విద్యార్థులు సులువుగా గుర్తించేందుకు వీలుగా కళాశాలల ముందు బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని కమీషనర్ శరత్‌చంద్ర దేశించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పరీక్షా కేంద్రాల తనిఖీని చేపట్టడం జరిగిందని వివరించారు.

## కొంపల్లి పురపాలక సంఘ ప్రత్యేక అధికారిగా చంద్ర మోహన్



సమావేశంలో మాట్లాడుతున్న చంద్ర మోహన్

**కొంపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

కొంపల్లి పురపాలక సంఘ ప్రత్యేక అధికారిగా ఎ. చంద్ర మోహన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయము నందు వివిధ సెక్షన్ల అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమీషనర్ వివిధ సెక్షన్ల అధికారులు, వార్డ్ అధికారులు, బిల్ కల్లెక్టర్లు పాల్గొన్నారు. తదనంతరం సమావేశములో ఈ క్రింది అంశములు చర్చించారు.వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఎల్‌ఆర్‌ఎస్ సర్వే, అడ్వర్ టైస్మెంట్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్‌అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ ప్రాపర్టీ టాక్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ అభివృద్ధి పనులను తెలుసుకొని పెండింగ్ గల వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇంజనీర్ ఆర్. నరేష్, అసిస్టెంట్ ఇంజనీర్ పి. ప్రవీణ్, మేనేజర్ యస్. వెంకటేశం పాల్గొన్నారు.

## శ్రీ సాయినాధుని ఆలయంలో ప్రత్యేక పూజలు..



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మారుతీ సాగర్ కుటుంబ సభ్యులు

**నిజాంపేట్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

నిజాంపేటలోని శ్రీ సాయినాధుని ఆలయంలో జరిగిన శివపార్వతుల కళ్యాణం కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ కుటుంబ సభ్యులు పాల్గొని తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ట్రస్ట్ సభ్యులు ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, ఏనుగుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దరువు అంజన్నకు పరామర్శ



అంజన్నను పరామర్శిస్తున్న విరాహాత్ అలి

**జీడిమెట్ల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు, ఓ యు జె ఏ సీ ఛైర్మన్ దరువు అంజన్న మాతృమూర్తి కమ్మరి లలితమ్మ పరమ పదించడంతో టి యు డబ్ల్యూ జె (ఐ జె యు) అధ్యక్షుడు విరాహత్ అలి దరువు అంజన్నను గురువారం కలిసి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజన్నతో ఆయన కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. 1990 దశకంలో సమాజం కోసం, తెలంగాణ ఉద్యమం కోసం తాము కలిసి చేసిన కార్యక్రమాల గురించి గుర్తు చేసుకున్నారు.లలితమ్మ మృతి పట్ల అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (ఐ జె యు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, దయా కర్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్,అంజన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పికెట్ భూలక్ష్మి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు



పికెట్ భూలక్ష్మి దేవాలయంలో ఘనంగా పూజలు చేస్తున్న భక్తులు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ 4వ వార్డు పికెట్‌లో ప్రసిద్ధిగాంచిన భూలక్ష్మి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. పంచ భూత భుమేశ్వర స్వామి శివపంచాయతన శివాలయం నిర్వహకులు, సోషల్ వర్కర్ జెట్టి ఉమేశ్వర్‌రావ్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద ఎసంఖ్యలో తరలివచ్చి శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సంసారమనే మండపానికి మూలాధారం శివుడే : గణపతి సచ్చిదానందస్వామీజీ



శివలింగానికి మహా రుద్రాభిషేకం చేస్తున్న గణపతి సచ్చిదానంద స్వామిజీ.

**కుషాయిగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మానవ సంసారం అనే మండపానికి మూలాధారం ఆ పరమశివుడేనని సర్వపాప లను హరించేవాడు సైతం ఆ పరమ శివుడేనని అవధూత దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అవధూత గణపతి సచ్చిదానంద స్వామీజీ పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణం కోసం ఆ మహా రుద్రుడికి అవధూత దత్త పీఠ ఆశ్రమంలో మహా రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ శివ నామస్మరణ తోనే సకల శుభాలు కలుగుతాయని ఆ పరమశివుడు భక్తులకు తల్లి, తండ్రి, గురువు అని భక్తుల కష్టాలు తీరుస్తారన్నారు. శివ నామస్మరణ తోనే మానవ తప్పిదాలు తొలగిపోయి పాపాలు హరించబడి దయా, దాన గుణాలు ప్రాప్తిస్తాయన్నారు. సకల బాధలను తొలగించి తల్లి లాంటి హృదయం కలిగిన బోలా శంకరుడు సాంబశివుడు భక్తులకు కైంకర్యం కలిగిస్తాడని బోధించారు. రుద్రాక్ష రూపేనా శివ దర్శనం ప్రాప్తియే అని ఆయన ఉద్బోధించారు. రుద్రాక్షను దర్శనం చిన్నత మాత్రాల రుద్రాక్ష మెడలో వేసుకున్నంత మాత్రాన స్వామి వారి కైంకర్యం లభించడంతోపాటు స్వామి వారికున్న బోలా శంకర తత్వం అలవర్చుతుందన్నారు. తద్వారా చెడు అలవాట్లను చెడును వదిలి మంచి బాటలో మానవుడు నడిచే అవకాశం ఉందన్నారు.. సహజ మానవులలో ఆరు గుణాలను జయించినప్పుడే మానవజన్మ సార్థకత సిద్ధిస్తుందన్నారు. ప్రతి నిద్రలోలుడు అలక్ష్మీ కారకుడు అవుతాడని,అతిగా నిద్రపోవడం మానుకోవాలనీ, ప్రతిగా నిద్రపోవడం తామస గుణ లక్షణం అన్నారు. ఇతరుల పట్ల గురుసుగా మాట్లాడడం మానుకోవాలని, మంగళప్రదమైన మాటలు మాత్రమే ఉచ్చరించాలన్నారు, అమంగళమైన దురుసు మాటలు ఆడిన ఇంట్ల లక్ష్మి ఉండబోదన్నారు. ధైర్య సాహస శ్రీ అని తెలిపారు. అధైర్యవంతునికి లక్ష్మి చేయూతనివ్వదు అన్నారు. కోపము క్రోధాన్ని త్యజించాలన్నారు. కోపం కొద్దిసేపు ఉండడం, క్రోధం శాశ్వతంగా ఉండడం అనే లక్షణాలను వీడినప్పుడే లక్ష్మీ కటాక్షం సంపూర్ణమవుతుందన్నారు. బద్ధకత్వాన్ని విడనాడాలని, దీర్ఘ సూత్రాన్ని అనగా అతిగా ఆలోచించడం మానుకోవాలని స్వామీజీ ఈ సందర్భంగా భక్తులకు తెలిపారు. ధార్మిక చింతన భర్తీ మార్గం ద్వారానే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని ఉద్బోధించారు.

### డోర్ సమాజ్‌ను ఎస్సీ బి గ్రూప్ లోనే ఉంచాలని ఎమ్మెల్యే కౌసర్‌కు వినతి



ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దిన్‌కు వినతి పత్రం అందజేస్తున్న డోర్ సమాజ్ సభ్యులు.

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**

గతంలో మాదిరిగానే డోర్ సమాజ్ ను ఎస్సీ గ్రూప్ బి లోనే ఉంచాలని కోరుతూ జియాగూడ శ్రీ వీరశైవ్ కక్కయ్య డోర్ సమాజ్ అధ్యక్షులు దత్తు పోల్ ఆధ్వర్యంలో గురువారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దిన్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో డోర్ సమాజ్‌ను ఎస్సీ (బి) గ్రూప్, సీరియల్ నెంబర్ 19లో ఉంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత రిజర్వేషన్ ప్రకారం డోర్ సమాజాన్ని సి గ్రూపును కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్య తిరేకిస్తున్నామన్నారు. ఎస్సీ కమిషన్ షమీమ్ అక్తర్ రిపోర్టులో డోర్ సమాజాన్ని అభివృద్ధి చెందిన వారిగా చూపించడం విడ్డూరంగా ఉందన్నారు. వినతి పత్రం అందించిన వారిలో డోర్ సమాజ్ ఉపాధ్యక్షులు సురేష్ గజ్ రే, సలహాదారులు వినోద్ చోగ్ లే, సభ్యులు గణేష్ చావ్ లే, ఉమేష్ అట్కర్, రాజేందర్ గజ్ రేలు ఉన్నారు.

## అమెరికాలోని ఎయిర్‌పోర్టులో నగర మహిళ గుండెపోటుతో కన్నుమూత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి27:** అమెరికాలో ఉంటున్న తన కుమారుడి వద్ద కొద్ది రోజుల పాటు ఉండేందుకు వెళ్లిన నగరానికి చెందిన మహిళ అక్కడ ఎయిర్ పోర్టులో గుండెపోటుతో మృతి చెందారు. లంగర్‌హౌజ్‌కు చెందిన కాయిశెట్టి లక్ష్మీభాయి (70) అనే మహిళ అమెరికాలోని కుమారుడి వద్ద 5 నెలల పాటు ఉండేందుకు మూడవ కుమారుడు శ్రీధర్‌తో కలిసి సోమవారం అమెరికాకు బయలుదేరారు.కాగా కుమారుడు అంతకముందు కుంభామేళకు వచ్చి పుణ్యం సాన్నం చేసి తల్లిని వెంట తీసుకొని అమెరికాకు పయనమయ్యారు. కుటుంబ సభ్యులంతా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చెరుకొని ఆమెకు హ్యాపీ జర్నీ అంటూ గ్రీట్ చేసి సంతోషంగా పంపించారు. అయితే మరుసటి రోజు మియామీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగి అక్కడి నుంచి డొమెస్టిక్ విమానం ఎక్కేందుకు వెడుతుండగా .. ఎయిర్‌పోర్టు ఆవరణలోనే ఆమెకు గుండె పోటుకు గురికావడంతో అక్కడిక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే సిపిఆర్ చేసినా ప్రయోజనం లేకుండా పోయింది.ఆమె మరణ వార్త తెలిసి ఆమె సోదరి ముత్యాల ప్రమీల, పెద్ద కుమారుడు కాయిశెట్టి శ్రీనివాస్‌రావు, ఇతర కుటుంబ సభ్యులు శోకతప్తులై విలపించారు. ఆమె పార్థీవ దేహం రాక కోసం కుటుంబ సభ్యులు, బంధువులు ఎదురు చూస్తున్నారు.

## పండ్లు కొనటానికి వెళ్లిన యువతి అదృశ్యం

**ముషీరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** శివరాత్రి రోజు పండ్లు కొనుక్కు వస్తానని చెప్పి వెళ్లిన యువతి కనిపించకుండా పోయిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం న్యూబోయిగూడలో నివసించే చమన్‌గోడ్, సురభిగోడ్‌లకు నలుగురు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడికి, పెద్ద కుమార్తెకు వివాహాలు జరగటంతో మిగిలిన ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. చిన్న కుమార్తె జ్యోతిగోడ్ (19) తల్లితో కలసి లేబర్ పనికి వెళ్తూ ఉండేది. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం పండ్లు కొనుక్కు వస్తానని చెప్పి పక్కింటి సుమతి దేవి అనే మహిళతో కలసి జ్యోతి బోయిగూడ రైల్వే బ్రిడ్జ్ దగ్గరకు వెళ్లింది. పండ్లు కొనుక్కున్న తరువాత దగ్గరలో ఉన్న పూల బండి వద్దకు వెళ్లి పూలు తీసుకువస్తానని సుమతిదేవికి చెప్పి జ్యోతి వెళ్లింది. పూలకోసం వెళ్లిన జ్యోతి ఎంతకూ రాకపోవటంతో పరిసర ప్రాంతాలలో వెతికి, సుమతిదేవి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు తెలియచేసింది. జ్యోతి ఆచూకి కోసం కుటుంబ సభ్యులు తెలిసిన ప్రాంతాలలో వెతికినప్పటికీ ఆచూకీ తెలియకపోవటంతో గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జ్యోతి తల్లి సురభిగోడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I AT TRIVENI COMPLEX: ABIDS: HYDERABAD**
**S.A. No. 303 OF 2024**

**1. M/S. AARVEE POLY TECH,** (A Partnership Firm) Having its office at Shed No.8A,Road No.13, IDA Mallapur, Medchal, Hyderbad-500076. Represented by its partner Shanigarapu Rajender.
**2. VANGA VENUGOPAL,** S/o. Vanga Dargaiah, Aged 48 Years, Occ.: Business, R/o. H.No. 6-99/7,Canara Bank, Near DVR Grammar School, Perzadiguda,RR District.
Please take notice that the above S.A. is posted for hearing on 19-03-2025, Before the Hon'ble Debts Recovery Tribunal-I. Therefore, above Respondents named are put on notice to appear either personally or through your Counsel on the said date at 10:30 am, failing which please note that, the Hon'ble Tribunal may proceed exparte and pass necessary orders.
**By the Order of the Court**
Date:27-02-2025 **P. Pratap, Advocate**
Place: Hyderabad **Counsel for the Applicant**

**IN THE COURT OF THE HON'BLE XIX SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD**
**E.P. No. 10 of 2023 IN O.S. No. 97 of 2022**
**Between:**
**Gautam Chand** ...Decree Holder
**AND**
**Future Retail Limited (Heritage Super Market)** ...Judgment Debtor
**TO WHOMSOEVER IT MAY CONCERN**
In the above-mentioned EP, the below mentioned movable articles are brought for sale to realize the Decree Debt of Rs. 7,39,801/-. Auction is going to take place on **10.03.2025** at 2nd Floor, Arihanth Arcade, Sy. No. 111, Brig. Syed Road, Thokatta Village, Center Point, New Bowenpally, Secunderabad at 10:30 am. Therefore, whoever is interested in purchasing the movable articles can attend and participate in bid which is open to all.
**SCHEDULE OF PROPERTY**
1.Iron Racks (52), 2.Iron Stand (1), 3.Fridges (Damage Condition) (4), 4.HeritageBeverages Fridge(1), 5.Fruits & Vegetables (cel frost) Fridge (1), 6.Air Commando (1), 7.Iron Big Stand (6), 8.Fire Cylinders (4), 9.Steel Iron Stool (2), 10.Small Plastic Stools (5), 11. Weighing Machine Big (1), 12.Weighing Machine Small (4), 13.Air Conditioner (3), 14. Essae DS-252 Machine (2), 15.Small Wooden Shelf (2), 16.Card Machine (Ingenico Company) (3), 17.Bar Code Scanner (2), 18.Counters (2), 19. C.C. Cameras (11), 20.Plastic Project Material Boxes (18), 21.Plastic Brackets (189), 22.Steel Drum (Small) (11), 23.Small Wooden Stands (13), 24.Steel Rack Big (1), 25.Steel Table (1), 26.Fans (12), 27.Small Printer (2), 28.Monitor (Wincor/Nixdorf) (3), 29.CPU (3), 30.Cash Boxes (3), 31.Cash Counters (3), 32. Orlbit (Fake Note Detector) (Electronics Communication) (1), 33.Printer HP (1), 34. Lenovo Monitor (1), 35.CPU (1), 36.Monitor (1), 37.Amplifier (Ahuja) (1), 38.Safe Locker (Small) with Lock (1), 39.Stroller Trolly (17), 40.Plastic Crates (45), 41.Plastic Trays (40), 42.Entrance Glasses (7), 43.Tube Lights with Pates (81), 44.Batteries (Big) (4), 45.Batteries (Small) (4), 46.Some Office Files, 47.Sarver (Small) (1), 48. Inventor (1), 49.Books, Pens & some Stationery Items, 50.Landline Phone (1), 51.Cash Counting Machine (1), 52.Tostar (Korya) (1), 53.Sound Box (1), 54.Steel Ladder (Small) (1), 55.Steel Ladder (Big) (1), 56.Rice Bags (94), 57. 5 kgs Rice Bags (81), 58. 30 kgs Rice Bags (5), 59. 25 kgs Rice Bags (2), 60. 50 kgs Rice Bags (5), 61.Plastic Covers Cartoon (1), 62. Floor Wiper (18), 63.Plastic Tiffin Boxes (55), 64.Kids School Bags (6), 65.Powerol by Mahindra Company (40 KVA) Generator.
**(By Order of the Hon'ble Court)**
Sd/- **Ashish Samat**, Advocate, (Counsel for the Decree Holder)
H.no. 1-8-54/1/1, 2nd floor, Above Pharma Plus, Sindhi Colony, P.G. Road, Secunderabad-500003. Ph +91 9700589433

తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
మల్కాజ్‌గిరి సర్కిల్-28
నిట్ నెం. 56/EE-28/SBZ/GHMC/2024-25. పని పేరు: నిర్వహణ పనులు ఇతరములు 01. అంచనా మొత్తం (రూ.లక్షల్లో) : 5.20. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ, సమయం, బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 28.02.2025 మ.12.30గం. మరియు 03.03.2025 మ.12.30గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 9154796465, 7331189186. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.28, GHMC.
DIPR.NO.10713-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 27.02.2025

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD**
**OA. NO. 570 OF 2024**
**BANK OF BARODA,** Rep. By Its Assistant General Manager Jubilee Hills Branch ...APPLICANT
AND
**PANASA DEEPTHI,** W/o. Panasa Ravi Kumar & ANR. ...DEFENDANTS
**SUBSTITUTED SERVICE OF SUMMONS UNDER RULE 23 (VIII) OF DRT (PROCEDURE) RULES, 1993**
To,
1. PANASA DEEPTHI, W/o. Ravi Kumar Panasa, Aged About 34 Years, Occ: Business, R/o. Flat No. 402, Plot No. 7, Sri Sai Residency, Manikonda, Puppalaguda, Ranga Reddy- 500089
2. PANASA RAVI KUMAR, S/o. Sankar Goud Panasa, Aged About 47 Years, Occ: Business, 376/b, Mathosree Apartments, Road No. 82, Film Nagar, Hyderabad, Telangana- 500033
Whereas the Applicant has instituted an Application under Section 19 of the Recovery of Debts due to Banks and Financial Institution Act, 1993 against you for recovery of a sum of **Rs. 33,26,615.78/-** as on 17-11-2024 together with future interest and other reliefs and the Hon'ble Tribunal ordered notice to you, by way of paper publication in "Vartha" Daily News Paper and posted the matter to 10-03-2025
You are hereby required to show cause on 10-03-2025 at 10.30 AM at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or through Advocate, as to, why the relief prayed for should not be granted. Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this the 27th day of February, 2025
**Asst. Registrar, Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500001**

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD**
**OA. NO. 628 OF 2024**
**BANK OF BARODA,** Rep. By Its Chief Manager MG Road Secunderabad Hills Branch ...APPLICANT
AND
**OMEGHA ROOFING SOLUTIONS PRIVATE LIMITED & ORS.** ...DEFENDANTS
**SUBSTITUTED SERVICE OF SUMMONS UNDER RULE 23 (VIII) OF DRT (PROCEDURE) RULES, 1993**
To
1. PADIDEM MUNEENDER, S/o. Lingaiah Padidam, Aged About 43 Years, Occ: Business, R/o. H. No. 1-1-115, P & AMP, T Colony, Street No. 1, Habsiguda, Hyderabad- 500017
2. SMT. BANDA SUJATHA, W/o. Padidem Muneender, Aged About 42 Years, Occ: Business, R/o. H. No. 1-1-115, P & T Colony, Street No. 1, Habsiguda, Hyderabad- 500017
Whereas the Applicant has instituted an Application under Section 19 of the Recovery of Debts due to Banks and Financial Institution Act, 1993 against you for recovery of a sum of **Rs. 20531512.42/-** as on 07-06-2024 together with future interest and other reliefs and the Hon'ble Tribunal ordered notice to you, by way of paper publication in "Vartha" Daily News Paper and posted the matter to 24-03-2025
You are hereby required to show cause on 24-03-2025 at 10.30 AM at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or through Advocate, as to, why the relief prayed for should not be granted. Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this the 27th day of February, 2025.
**Asst. Registrar, Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500001**

**BEFORE THE HON'LE DEBTS RECOVERY TRIBUNAL-1- 3RD FLOOR, TRIVENI COMPLEX:: ABIDS:: AT HYDERABAD.**
**O. A. No.440 of 2024**
**BETWEEN:**
M/s. Bank of India, Bashirbagh Branch ...Applicant
AND
Sri. Bashakarla Mahesh.. ...Defendant
To,
Sri. Bashakarla Mahesh, S/o Somaiah, Aged 41 years, Occ: Business, Gender: Male, S/o Flat No.201, H.No.8-56/2, Sri Sai Sadan, Apartments, Annapurna Colony, Peerzadiguda, Medipally Mandal, Hyderabad-500 039 and also at D. No.8-2/55, Plot No.55 North Part, Sy No.428, Rampally village, Keesara Mandal, Medchal Malakjgiri District-501301.
(Sole Defendant)
**SUMMONS**
Whereas the applicant has instituted an application under Section 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act, 1993 against the you for recovery of a sum of 41,84,098-03 Ps. Ps together with current and future interest, costs and for other relief's. The above mentioned defendant is therefore hereby directed to appear before the Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of their defense to show cause within 30 days from the date of publication or on 08-04-2025 at 10-30 A.M as to why relief's prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determined in your absence.
**[BY ORDER OF THE HON'BLE REGISTRAR:: DRT-1:: HYDERABAD]**
**D. BRAHMA REDDY(2144/2005) Advocate,**
H.No.1-11-164, Plot No.113W/P, Road No.3, Telephone Colony, R.K. Puram, Hyderabad-500102.
**MOBILE NO. 8801166220**
Email: dbradvocate@gmail.com
COUNSEL FOR APPLICANT

**PUBLIC NOTICE**
That my client Mr. Yennam Umeshwarrao Satyanarayana S/o. Mr. Satyanarayana Narahari Yennam, Having its office R/o. H. No. 4-8-113 Gowliguda Ram Mandir, Nampally, Hyderabad Telangana-500012 has lost link Original Sale Deed bearing Nos.29649/2016 dated 22.12.2016, 22365/2018 dated 15.06.2018 and General Power Of Attorney bearing No. 19011/2017 dated 05.09.2017, registered before SRO, Sangareddyin respect of Plot bearing No. 221, admeasuring 300 Square Yards which is equivalent to 250.8 Sq.Mtrs, forming part of the approved layout of HMDA, vide No. 73/Lo/Plg/ HMDA/2016, dated 19.08.2016, in survey Nos. 593, 590/A and 576/AA, situated at Patighanpur Village& G.P., Patancheru Mandal, Sanga Reddy District Telangana, while obtaining Xerox at KGN Xerox LLP (shop) at Khairtabad, Hyderabab on 20.02.2025. If anybody found that document may misuse it therefore, the general Public are hereby informed not to deal with the said property with any person. In spite of this notice if anybody enters any transaction my Clients are not responsible for the same.
**MACHERLA SANTHOSH**
ADVOCATE
#3-4-759, GROUND FLOOR, ADJ. TO RUSHIL'S PHARMACY, OPP TO HP PETROL, BARKAT PURA HYDERABAD-500027
**CELL : 8143621720**

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, R.R.DISTRICT :: AT L.B.NAGAR**
**A.S.NO. 30 OF 2024**
**BETWEEN**
M/S SRI TIRUMALA HOSING PVT.LTD. REP BY ITS MANAGING DIRECTOR, N. ASHOK KUMAR & ANOTHER ...Appellant
AND
**SRI BALLEPU NARSIMHA & OTHERS ...RESPONDENTS**
To
R4.GANTA VEERAIAH CHOWDARY, S/O SURYANARAYANA, AGED ABOUT 66 YEARS, OCC: BUSINESS, R/O PLOT NO.217, FI COLONY, VANASTHALIPURAM, HAYA THNAGAR MANDAL, RANGA REDDY DISTRICT.
R5. BALLEPU NARSAMMA, W/O LATE B. VENKAIAH, AGED ABOUT 92 YEARS, OCC: AGRICULTURE.
R6. BALLEPU BHADRAIAH, S/O LATE B. VENKAIAH, AGED ABOUT 57 YEARS, OCC:PRIVATE SERVICE.
R7. BALLEPU SATISH KUMAR, S/O B.BHADRAIAH, AGED ABOUT 32 YEARS, OCC:BUSINESS
R8. BALLEPU SAI KUMAR; S/O B.BHADRAIAH, AGED ABOUT 31 YEARS, OCC:BUSINESS.
RESPONDANTS NO.5 TO 8 ARE R/O H.No.1-45, BALIJEGUDEM, HAYATHNAGAR MANDAL, RANGA REDDY DISTRICT
Sir,
Whereas the Appellants filed the above Appeal against the Judgment and Decree passed by the IV Addl. Senior Civil Judge, Ranga Reddy District, L.B.Nagar vide O.S. No.l61/2016, dated 15.12.2023. The above appeal is posted for your appearance on 12-03-2025 at 10-30 A.M.
Therefore you are requested to appear before this Hon'ble court in person or through counsel duly instructed at 10-30 A.M. on 12-03-2025. Otherwise the matter will be decided exparte in your absence.
**(By order of the court)**
**V. RANGA REDDY**
ADVOCATE
COUNSEL FOR THE APPELLANT
H.No.11-8-148,Vikasnagar, Saroornagar. HYDERADAD -35.
**9848079418**

## మహిళా సంఘం భవనం మరమ్మతులకు నిధులు మంజూరు


కార్పొరేటర్ లచ్చిరెడ్డి ని సన్మానిస్తున్న మహిళా సంఘం సభ్యులు.

**వనస్థలిపురం. ఫిబ్రవరి. 27.ప్రభాతవార్త :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ లోని మహిళా సంక్షేమ సంఘ భవనం అభివృద్ధి , మరమ్మతుల కోసం 12.80 లక్షల రూపాయలు మంజూరు కావడంతో మహిళా సంక్షేమ సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మహిళా భవనమును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహిళ సంక్షేమ సంఘం భవనం కోసం 12.80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంలో సహకరించి కృషి చేసిన కార్పొరేటర్ కి మహిళా సంక్షేమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా దశలవారీగా ప్రతి సమస్య మరియు అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ సంఘం సభ్యులు పద్మ, అర్చన, అరుణ, గౌతమి, లావణ్య, లక్ష్మమ్మ, అరుణ, పుష్ప, విజయలక్ష్మి, జ్యోతి మరియు పార్టీ నాయకులు మహేష్ గౌడ్, దుర్గాప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మారుతి మందిర్‌లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం


స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న దేవాలయం చైర్మన్ చిట్టింపల్లి కిరణ్ కుమార్, ధర్మకర్తలు గౌని చంద్రయ్య, గడ్డం నరేందర్ తదితరులు

**మలక్ పేట ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దిల్ షుక్ నగర్ మారుతి మందిర్‌లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని బుధ వారం రాత్రి శివపార్వతుల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయం చైర్మన్ చిట్టంపల్లి కిరణ్ కుమార్, ధర్మకర్తలు గౌని చంద్రయ్య, గడ్డం నరేందర్, బొట్టు శ్రీనివాస్, సంధ్యా తదితరులు శివపార్వతుల కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూ రుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ రవీందర్ రెడ్డి, సూపర్ వైజార్ గోవర్ధన్, ఆలయ అర్చకులు ప్రహ్లాదశర్మల తోపాటు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి : ఎమ్మెల్యే


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, చిత్రంలో శివ యాదవ్ తదితరులు

**మలక్ పేట ,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని యాఖత్ పూర ఎమ్మెల్యే మేరాజ్ జాఫర్ హుస్సేన్ పేర్కొన్నారు. యాకుతపుర నియోజకవర్గం కుర్మగూడ డివిజన్ లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును నియోజకవర్గ ఎమ్మెల్యే మేరాజ్ జాఫ్ఫర్ హుస్సేన్, కుర్మగూడ డివిజన్ కార్పొరేటర్ షాఫ్ఫాత్ అలీ, యాకుతపుర నియోజకవర్గం నాయకులు యాసీర్ అరఫాత్, తెలంగాణ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేరాజ్ జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ భారత్ నగర్ లో రూ.13 లక్షలతో సీవరేజ్ మరమ్మతు పనులు, రూ.36 లక్షలతో ఓల్డ్ మాదన్న పేటలో మరమ్మతు పనులు చేయించడం జరిగిందని వివరించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు సిరాజ్, ముబీన్ ఖాన్, రబ్బానీ, అక్రమ్, షాజ్జు, ముల్తాని వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి : కార్పొరేటర్


కాలనీవాసులతో జలమండలి జీఎంను కలిసిన నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కాలనీల్లో తాగునీటి సరఫరా సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి గురువారం జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. రాఘవేంద్ర కాలనీలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయన్న కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కాలనీ వాసులతో కలిసి గురువారం ఆయన జీఎంను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలోని సమస్యను పరిష్కరించాలని పలుమార్లు సిబ్బంది దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని జలమండలి అధికారులు సమస్యను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం గాయత్రినగర్‌లో పర్యటించి కాలనీలో వీలైనంత త్వరలో సీసీరోడ్లు వేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పటిష్ట ప్రణాళికతో రోడ్లను పూర్తిచేయాలని డీఈఈ దామోదర్, ఏఈ హేమ నాయక్‌లకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు కోట రవీందర్‌రెడ్డి, చిన్న, హరినాథ్ పాల్గొన్నారు.

**శివపార్వతుల కళ్యాణోత్సవంలో....**

అన్మగల్ హయత్‌నగర్‌లోని పురాతన శివాలయంలో గురువారం జరిగిన పార్వతీ, పరమేశ్వరుల కళ్యాణోత్సవానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదిదంపతులు శివపార్వతుల కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు.

## భక్తులకు పండ్ల పంపిణీ

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీలోని శివాలయంలో ఉపవాసం ఉండే భక్తులకు బుధవారం రాత్రి ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్తా పనులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ హెల్త్‌క్యాంప్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా, బుగ్గారపు శరత్చంద్ర, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల మధ్య సమన్వయ లోపం

-నేరేడ్ మెట్ డివిజన్ డిఫెన్స్ కాలనీలో జోరుగా అక్రమ నిర్మాణాలు
-చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
-నోటీసులతో సరిపెడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- సీరియల్ నెంబర్ వస్తేనే చర్యలు చేపడతాం
-అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్





**నేరేడ్ మెట్,ఫిబ్రవరి 27ప్రభాతవార్త :** మల్కాజ్గిరి సర్కిల్లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని పలు డివిజన్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసిన అధికారులు నోటీసులు జారీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప అక్రమ నిర్మాణాలను ఆపేందుకు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో మల్కాజ్గిరి సర్కిల్లో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుంది. బిల్డింగ్ నిర్మాణానికి కావలసిన అనుమతులు నిబంధన మేరకు ఇవ్వాల్సి ఉండగా తమ ఇష్టానుసారం టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇస్తున్నారు. లక్షల రూపాయలు ముడుపులు దండు కొని అనుమతులను జారీ చేయడంలో మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ విభాగం చేతివాటం భేషుగ్గా ఉన్నదని పలువురు పేర్కొంటున్నారు. ప్రధానంగావి నాయక నగర్ డివిజన్ డి మార్ట్ ముందు ఇచ్చిన అనుమతే దీనికి నిదర్శనం. అదేవిదంగా నేరేడుమెట్ డివిజన్ పరిధిలోని మధురానగర్ డిఫెన్స్ కాలనీ యాప్రాల్ తదితర ప్రాంతాలలో నిబంధనలను విస్మరించి స్టిల్ టు ప్లస్ త్రి అనుమతులను పొంది ఒక ఫ్లోర్ పెంట్ హౌస్ అధికంగా వేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా కృపా కాంప్లెక్స్ సివా రేజ్ ప్లాంట్ ప్రాంతంలో ఓ బిల్డర్ స్టిల్ట్ ప్లస్ టు అనుమతి పొంది ఒక ఎక్స్‌ట్రా వేసాడు ఈ అక్రమ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంగీతకు పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. మల్కాజ్గిరి, గౌతమ్ నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్,వినాయక నగర్ ,మోలాలి, నేరేడ్ మెట్ డివిజన్లలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని నేరుగా ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం స్పందించడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. నిర్మాణాల కోసం రెండు అనుమతులు పొంది ఒకే నిర్మాణాన్ని చేపట్టడం, అంతేకాకుండా అదనంగా మరో రెండు అంతస్తులు వేయడం ఇలా ప్రభుత్వానికి ఎలాంటి రుసుము చెల్లించకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో టౌన్ ప్లానింగ్ ద్వారా రావలసిన ఆదాయం ప్రభుత్వానికి రాకుండా పోతుంది. అధికారులకు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే, ప్రభుత్వం రెగ్యులరేషన్ స్కీం తెస్తుంది దాంట్లో అక్రమ నిర్మాణానికి, సక్రమ నిర్మాణం చేసేందుకు రుసుము చెల్లించుకుంటారని ఓ ఉన్నత అధికారి బహిరంగంగా పేర్కొనడం హాస్యాస్పదంగా ఉన్నది. అక్రమ నిర్మాణాలను నివారించాల్సిన నోడల్ అధికారి ఇలాంటి ఉచిత సలహాలు చెబుతుంటే విడ్డూరంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ దృష్టికి అక్రమ నిర్మాణాలు తీసుకెళ్లినా,నోటీసులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునే తీరు చూస్తుంటే పలు అనుమానాలకు తెర లేపుతుంది అని స్థానిక ప్రజలు పేర్కొంటున్నా రు.మల్కాజిగిరి సర్కిల్ లో సెట్ బ్యాక్ లు వదలకుండా , అనుమతుల మేరకు నిర్మాణాలు చేపట్టకుండా విచ్చలవిడిగా గా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నిత్యం అక్రమ నిర్మాణాలపై ప్రజావాణి, ఇన్వార్డ్‌లో ఫిర్యాదు చేసిన దరఖాస్తులను బుట్ట దాఖలాలు చేస్తున్నారే తప్ప ఇచ్చిన ఫిర్యాదును పరిష్కరించే దిశగా అధికారులు చొరవ చూపడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. డిఫెన్స్ కాలనీలో సస్టిల్ట్ ప్లస్ త్రి నిర్మాణం కోసం అనుమతి పొంది మరో అదనపు అంతస్తూ వేశారని మంగళ వారం సైతం పిర్యాదు చేసారు. అధికారులు మాత్రం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని, పరోక్షంగా నిర్మాణదారులకు సహకరిస్తున్నారని బహిరంగంగా చర్చ కొనసాగుతుంది. ఇప్పటికైనా జోనల్ అధికారులు, నోడల్ అధికారి మల్కాజ్గిరి సర్కిల్ అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# చంపాపేటలో చికెన్, ఎగ్స్ మేళా.... ఎగబడ్డ జనం

**సైదాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** చంపాపేట, కర్మన్ ఘాట్ చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెన్‌కాబ్ చికెన్ సహకారంతో చంపాపేటలోని ఆర్.వి.ఆర్ చికెన్ సెంటర్ వద్ద గురువారం చికెన్, ఎగ్స్ మేళాను ఏర్పాటు చేశారు. ఫ్రై చికెన్, బాయిల్డ్ ఎగ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికెన్‌పై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, నిర్భయంగా చికెన్, గుడ్లు తినవచ్చని అన్నారు. బర్డ్ ఫ్లూ గురించి ఎవరు భయపడాల్సిన అవసరంలేదని, 70 డిగ్రీల కంటె ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద ఉడికించిన పదార్థంలో ఎలాంటి వైరస్ ఉన్నా చనిపోతుందని, మనం చికెన్‌ను వంద డిగ్రీల వద్ద ఉడికిస్తాము కాబట్టి ఎలాంటి అనుమానం లేకుండా చికెన్‌ను తినవచ్చని అన్నారు. కాగా చికెన్, ఎగ్స్ మేళాకు భారీ ఎత్తున ప్రజలు వచ్చి చికెన్ ఫ్రై, ఎగ్స్‌ను లాగిస్తూ మజా చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్, కార్యదర్శి బాలరాజు, సభ్యులు వేణి చౌదరి, రాజవర్ధన్, గణేష్, వెంకట్‌రెడ్డి, దేవేందర్, కరుణాకర్ గౌడ్, నరేందర్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చికెన్ తింటున్న మిద్దెల జితేందర్, సామ రమణారెడ్డి

## అగ్ర రాజ్యాలతో పోటీ పడుతున్న భారత్ - డాక్టర్ విఖార్ సయ్యద్


సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను తిలకిస్తున్న డాక్టర్ విఖార్ సయ్యద్, డాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫజల్ ఉర్ రెహమాన్ తదితరులు

**మలక్ పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, అగ్ర రాజ్యాలతో పోటీ పడుతుందని బీబీ క్యాన్సర్ అండ్ జనరల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ విఖార్ సయ్యద్ అన్నారు. రోబోటిక్స్ అండ్ సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్ ను గురువారం మలక్ పేట్ లోని డాన్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మన దేశం 25 ఏళ్ల క్రితం నాటి ఎడ్ల బండిని ఉపయోగించే దేశం కాదని, అత్యాధునిక రవాణా సదుపాయాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాలతో ముందంజలో ఉందన్నారు. నేడు మన యువతలో కనిపిస్తున్న ప్రతిభ వల్ల సాంకేతిక, శాస్త్రీయ, విజ్ఞాన తదితర రంగాల్లో దేశం ముందుకు దూసుకెళ్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రపంచం పోటీ పడుతున్న తరుణంలో అందుకు అనుగుణంగా భారతదేశం ఆ దిశలో ముందుకు సాగుతుందన్నారు. విశ్వమంతా సైన్స్ అండ్ టెక్నాలజీ పై ఆధారపడి ఉందని, ఈ తరహాలో సైన్స్ అండ్ టెక్నాలజీతో పాటు రోబోటిక్స్ పై ఎగ్జిబిషన్లు నిర్వహించడం, విద్యార్థుల ప్రతిభకు పదను కల్పించినట్లవుతుందన్నారు. దేశ యువత సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో విశేష కృషి చేస్తుందని దీంతో దేశ ప్రతిష్ట విశ్వ వ్యాప్తంగా విస్తరిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. డాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫజల్ ఉర్ రెహమాన్ ఖుర్రం మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాన్ హై స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు తౌసిఫ్‌ఉర్ రెహమాన్, సఫీ ఉర్ రెహమాన్, బీబీ క్యాన్సర్ జనరల్ ఆసుపత్రి జనరల్ మేనేజర్ మొయిద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**హయత్‌నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి కన్పించకుండా పోయిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు... అన్మగల్ హయత్‌నగర్ సాయినగర్ కాలనీకి చెందిన పెరుమాళ్ల కమలాకర్(44)ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 23న పనిమీద ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన అతను రాత్రయినా ఇంటికి తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితులను విచారించినా ఫలితం లేకపోవడంతో కమలాకర్ భార్య మణెమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శివసాయినగర్‌లో కనుల పండువగా శివపార్వతుల కళ్యాణం


శివపార్వతుల కళ్యాణాన్ని నిర వ్వహిస్తున్న దృశ్యం

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలో శివపార్వతుల కళ్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. స్థానిక శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో నిర్వహించిన మహా శివరాత్రి పర్వదిన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త జనుల మధ్య శివ పార్వతుల కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. అదే విధంగా లింగోద్భవ కాల అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి, సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకట కృష్ణారావు, వెంకట రమణ, అన్నాజీరావు, రామమోహనరావు, అర్చకులు శ్రీకాంత్ శర్మ, లక్ష్మీ గణపతిరావులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం టెండర్లు పిలువాలని జీఎంకు కార్పొరేటర్ వినతి


జలమండలి జీఎం సంతోష్ కుమార్‌తో మాట్లాడుతున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** డివిజన్‌లో డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని నాచారం డివిజన్ కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. నాచారం డివిజన్ లోని భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారాని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మంజూరు చేయించిన పనులకు టెండర్లు పిలవాలని జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్‌ను నాచారం డివిజన్ కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కోరడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ తదితరులు పాల్గొన్నారు .

## భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం


హారతి ఇస్తున్న ఉపేందర్‌గుప్తా

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఖర్మన్‌ఘాట్‌లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్‌హాల్‌లో శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి ఉపాసకులు, ఆధ్యాత్మిక గురువు, శ్రీసోమిశెట్టి నాగరాజుస్వామి ఆధ్వర్యంలో లోకకళ్యాణ కోసం శివ అభిషేకం, అర్చన, శివకళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మృత్యుగండ నివారణ, గ్రహదోష పరిహారం, నక్షత్రదోష పరిహారం, ఋణదోషనివారణ, దాంపత్య అన్యోన్యత సకాల వివాహం, సకాల సంతానం, అష్టఐశ్వర్యం, సంపూర్ణ ఆయురారోగ్యం, గృహ యోగ్యత, విదేశీయాన యోగ్యత, విద్యా, ఉద్యోగ, వ్యాపార అత్యున్నత అభివృద్ధి కోసం సహస్ర పార్థివలింగార్చన, మహాన్యాస పూర్వక ఏకాదశ వార మహారుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డాక్టర్ మొగుళ్లపల్లి ఉపేందర్‌గుప్తా, సూరిశెట్టి శ్రీనివాస్, సురేష్, సిహెచ్.బాలరాజ్, సురేందర్, వర్గాంటి వేణు, కాచం శ్రీనివాస్, లింగం పలువురు భక్తులు పాల్గొన్నారు.

## శివాభిషేకంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్


శివాభిషేకం చేస్తున్న జిన్నారం విటల్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం సంధర్భంగా చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీ శివాలయంలో బుధవారం రాత్రి చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విటల్‌రెడ్డి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పవన్, గట్టు శ్రీనివాస్, రమణరెడ్డి, అజయ్, నరహరి, కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

**1న మన ఆలోచన ముఖ్యుల అత్యవసర సమావేశం:కటకం**

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మనఆలోచన ఆధ్వర్యంలో మన మనందరం అనేక కార్యక్రమంలో పాల్గొంటూ క్రియాశీలకంగా ఉంటున్నామని, గత 3 నెలలలో మన ఆలోచన కొత్త ఆలోచనలతో కార్యక్రమాలు జరుపుతూ ప్రతిభ కలిగిన, వ్యక్తిత్వం కలిగిన, సంస్థ నిర్మాణం పట్ల అంకుటిత భావం కలిగిన వారిని గుర్తించిందని మనఆలోచన ఫౌండర్ చైర్మన్ కటకం నర్సింగ్రావు పేర్కొన్నారు. మన ఆశయాలను, ఆలోచనలను, పటిష్టంగా ముందుకు తీసుకెళ్లడానికి మార్చి 1వ తేదీన నాగోల్‌లో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. మన సంబంధాలను, పరిచయాలను పెంపొందించుకుంటూ మనం అనుకున్న సామాజిక న్యాయం సాధించాలన్న, బీసీలకు రాజ్యాధికారం రావాలన్న, ఉన్నతమైన ఆశయాలు కలిగిన వాళ్లను ఒక గ్రూపుగా తయారు కావలసిన అవసరం ఉందన్నారు. కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకోవడం కోసం మార్చి 1వ తేదీ శనివారం ముఖ్యులతో సమావేశం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి : జంగం మధుకర్‌రెడ్డి


పెండింగ్‌లో ఉన్న పనుల గురించి ఎమ్మెల్యేకు వివరిస్తున్న జంగం మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని ప్రెస్ కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో పాటు యాకుత్‌పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను కలిసారు. ప్రెస్ కాలనీలో పాటు డివిజన్ లోని ఇతర కాలనీలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల గురించి మధుకర్‌రెడ్డి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ తో చర్చించారు. అభివృద్ధి పనులకు వెంటనే నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, విజయ్ కుమార్:, జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రమాదేవి, అమృత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ


స్కాలర్‌షిప్ చెక్కులను అందజేస్తున్న బిక్షపతిచారి, ముఖేష్, గోవర్ధన్‌రెడ్డిలు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తండ్రి గారైన జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ తరఫున మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ చెక్కులను అందజేశారు. విశ్వేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఫౌండేషన్ వారు పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో రాణించిన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ వారు అదజేసిన చెకు 2లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేషన్-1, 2 బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ కోదూరు సోమేశ్వర్, నాయకులు గాజుల మధు, వలభోజు గోపీనాథ్, బచ్చనమోని కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, అమర్‌నాథ్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మిరియాల శ్రీనివాస్, గన్నోజు చంద్రశేఖర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడలో చిలుకానగర్ టీమ్‌కు బహుమతి


వాలీబాల్ క్రీడలలో విజయం సాధించిన రన్నర్ టీమ్ బహుమతి అందజేస్తున్న బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్భంగా సింగిరెడ్డి వికాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడలలో చిలుకానగర్ టీమ్‌కు ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా చిలుకానగర్ వార్డు కార్యాలయంలో చిలుకానగర్ టైగర్స్ టీమ్ కెప్టెన్ శ్యామ్ రన్నర్ ట్రోఫీ కప్‌ను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ వాలీబాల్ క్రీడా పోటీలలో చిలుకానగర్ టీమ్ ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. రన్నర్ టీమ్‌కు రూ.30వేల బహుమతి అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఏదుల కొండల్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్ యాదవ్, కొల్లూరి శ్యామ్, ఎండి.గౌస్, రాకేష్, మస్తాన్, భాను, వాసు, ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ గ్రామర్ స్కూల్ ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా


సాగర్ గ్రామర్ స్కూల్ ముందు ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు దృశ్యం.

**ఉప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** సాగర్ గ్రామర్ స్కూల్‌లో ఇటీవల జరిగిన సంఘటన నేపథ్యంలో స్కూల్‌ను మూసివేయడం తగదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ సాగర్ గ్రామర్ స్కూల్‌లో విద్యార్థి మరణించారనే కారణంగా స్కూల్‌ను సీజ్ చేశారని తెలిపారు. అయితే ఇప్పటి వరకు స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదని విమర్శించారు. పిల్లలు స్కూల్‌కు వెళ్లకపోవడం వల్ల తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నామని, తమ పిల్లల భవిష్యత్ కాపాడాలని వారు విన్నవించారు. విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని స్కూల్ తెరిపించాలని కోరారు. త్వరలోనే వార్షిక పరీక్షలు కూడా ఉన్నాయని, విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆలస్యం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్కూల్‌లో చదువుతున్న వెయ్యి మందికి పైగా విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు శారధ, చైత్ర, ఎం.రాజు, ఎ.శ్రీనివాస్, రవికుమార్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నేతల పూజలు


కోదండ రామలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, అకారపు అరుణ్ తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల వద్ద పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం శ్రీ కోదండ రామలింగేశ్వరస్వామి ఆలయం, వెలుగుగుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయం, వెంకట్‌రెడ్డినగర్ ఈశ్వరి పౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్, సీనియర్ నేత కంది ఆగిరెడ్డి, నియోజకవర్గం అధ్యక్షుడు కంది శ్రవణ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, పలువురు ఆలయ కమిటి నేతలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలు ఆనందోత్సవాలతో చేసుకున్నారని తెలిపారు.భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యమకంలో పలువురు ఆలయ కమిటి నేతలు, భక్తులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది:పవన్


అన్నదానం చేస్తున్న పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** అన్ని దానాలకన్నా అన్నదానం చాలా గొప్పదని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ సేవ సమితి ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఉపేందర్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్‌తాత, సాయి, రాజు పాల్గొన్నారు.

## రాగన్నగూడ శివాలయంలో ఘనంగా రుద్రాభిషేకాలు


రుద్రాభిషేకం నిర్వహించిన భాగ్యనగర్ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని రాగన్నగూడలోనున్న శివాలయంలో రుద్రాభిషేకాలు ఘనంగా జరిగాయి. మహా శివరాత్రి పూజల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రుద్రాభిషేకాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి శివలింగానికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి విద్యాపతి ముదిరాజ్, తిరుపతి ఆంజనేయులు ముదిరాజ్ పాల్గొన్నారు.